

# స్తోత్రావళి

పద్మలోచన కృష్ణా ! జగదభివందిత జగన్నాధా !
నినుబూజించుచు,నీకధావళులాలకించుచున్ నీ
దివ్య గుణనామ సంకీర్తన ములెజేతు నశ్రాంతంబు
హే ! కృపాపర ! మా తల్లివి దండ్రివి గురుండవు
నీవెగదా, కరుణను బ్రోవవయా కమలేశా!

ఏజన్మసుసంస్కారఫలంబొ నేటి నీ సేవాభాగ్యంబు
:భీకరసంసారగతులన్ బడిపరిభ్రమించుచున్న నన్
నీకృపారసదృష్టింబ్రసరించి, అనిశంబు, నీపాదసరోజ
చింతనయె నా మనంబునన్నిల్వ గాజేసి,నన్ననుగ్రహించి
క్రమ్మఱబుట్టెడు బాధ మాన్పవె నిత్యానుకంపానిధీ!!

2.కమలదళనేత్ర కమలేశా !సర్వాభరణభూషిత
సుందరశరీరా! సకలజనహృదయాంతరాళంబులన్
దివ్యజ్యోతివైవెల్గొందు అచ్యుతానంత గోవింద
నాహృదయఫలకానసిండిన నీదివ్యరూపమెగొల్తు
అనిశంబు హే! కృపాపర!నమస్సుమాంజళులివె నీకయ్య
కరుణన్నన్ననుగ్రహింపవే కమలలోచనా!

3.భజియింతు యనవరతము సర్వాత్మ, ఆ రమా మనోనాయకున్
మ్రొక్కునుతింతు,విశ్వమయు,నా చక్రి పదపద్మములకున్
ఏ తపములొన్నియగలేదు, వేదవేదాంగపరిజ్ఞాన మసలేలేదు
ఆ జగతీనాధున్ చిత్తంబునన్నిల్పి నిరతము నా శ్రీధరు
పదారవింద ముల్ సద్భక్తిన్ గొల్చుటేతప్ప,వేఱొండెరుంగ
నన్నేరీతిం బ్రోచునో, ఆ రమణీ విభుండు,నాభాగ్యంబెట్లున్నదో!!

**4.**హే!విశ్వేశ!ఇందిరా మనోహర! ముకుంద మాధవా!
ప్రసన్నానీకరక్షామణీ !నినుశరణుజొచ్చిన,నన్ కావుమటంచు
సన్నుతిజేతు, భవత్పాదాబ్జముల్ నాహృదబ్జమునన్ దగులనీవె
యటంచు జాలవేడితి, హే!కృష్ణ! దయాపర!నాసర్వమునీవెయని
మదినెంచి కొల్తు యనవరతము,నీకరుణజూపి,నావ్యధల్బాపి
ననుబ్రోవగరాదా !కరుణామయా!!

**5.**అచ్యుత, జనార్ధన, సంకర్షణ, వాసుదేవ ఆది నీ
దివ్యనామంబులె జపించుచున్, భక్తియుక్తులన్నిన్నెగొల్చి
సంస్తుతిజేతు అనుదినంబు, హే! పుండరీకవరద,-
పద్మదళనేత్ర పరంధామా! నీపదసేవాసంసక్తియెగాక
నొండేమియున్ కోరగానేర నీకున్మ్రొక్కెద ఆదరింపవే